**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ),**

**కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,**

**అమరావతి- 522237.**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 07.11.2025**

## "గ్రీవెన్స్ డే"లో అర్జీలు స్వీకరించిన GRM నోడల్ అధికారి పి.జయశ్రీ

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతుకూలీలు తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(GRM) నోడల్ అధికారి పి.జయశ్రీ గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన అర్జీలను పరిష్కరిస్తామని నోడల్ అధికారి గారు హామీ ఇచ్చారు. సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో పలు ఫిర్యాదులను పరిష్కరించారు. మిగిలినవి వెంటనే పరిష్కరించాలని, సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని నోడల్ అధికారి గారు సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో 19 ఫిర్యాదులు వచ్చాయన్నారు.

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:

1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 13

2.సామాజిక సంక్షేమ విభాగం(ఇంజనీరింగ్) = 2

3. ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్= 1

4. ఎల్పీఎస్ ఇన్‌ఫ్రా= 1

5. ఆఫీస్ మేనేజ్‌మెంట్= 1

6. సామాజిక సంక్షేమ విభాగం= 1

గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్.భాగ్యరేఖ, జి. భీమారావు, జి. రవీందర్, ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, బి. శ్రీనివాస్ నాయక్, ఎస్టేట్స్ విభాగ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే(LA) ఎస్. రవీంద్ర ప్రసాద్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపి సిఆర్డిఏ.**

ABN ఆంధ్రజ్యోతి

## అర్జీలు స్వీకరించిన నోడల్ అధికారి



అర్జీలను స్వీకరిస్తున్న నోడల్ అధికారి జయశ్రీ

తుళ్లూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతుకూలీలు తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(జీఆర్ఎం) నోడల్ అధికారి పి.జయశ్రీకి అందజేశారు. అర్జీల సమస్యలను పరిష్కరిస్తామని నోడల్ అధికారి హామీ ఇచ్చారు. సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదుల్లో కొన్ని పరిష్కరించారు. మిగిలినవి వెంటనే పరిష్కరించాలని, సమస్యలు తీర్చటంలో అలసత్వం వద్దని నోడల్ అధికారి సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే గ్రివెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కేఎస్ భాగ్యరేఖ, జి.భీమారావు, జి.రవీందర్, ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, బి.శ్రీనివాస్‌నాయక్, ఎస్టేట్స్ విభాగ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎస్.రవీంద్రప్రసాద్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జేడీ సీహెచ్. మధుసూదనరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

08/11/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

## Grievance Day at CRDA office held

HANS NEWS SERVICE
GUNTUR

A Grievance Day was held at the CRDA office in Tullur to address issues of farmers and agricultural labourers from the Amaravati Capital Region on Friday. Several farmers submitted their petitions to the Grievance Redressal Management nodal officer P Jayasree.

She assured petitioners of early resolution of their grievances and instructed officials to avoid delays. Some issues were resolved on the spot, while others were directed to the respective departments for prompt action.

She urged farmers to utilise Grievance Day, conducted every Friday from 10:00 AM to 1:00 PM. A total of 19 petitions were received.

Special deputy Collectors M Seshireddy, P Padmavathi, B Srinivasa Nayak, G Bheemarao, KS Bhagyarekha, Zonal Joint Director (DP) CH Madhusudhan Rao, Tahsildars and other officials participated.